# తీయనిపిలుపు



-శ్రీసాయిపల్లవి

...ళ్ళు గోడగడియారానికి అతు ...ప్పుడెప్పుడు ఆరవతుందా అని ...స్తున్నారు. ఈరోజెందుకో నిము ...ంగా కదలడం లేదనిపించిందతనికి. ... హోల్‌సేల్ వ్యాపారి. మిగతా విష ...టేమో గానీ అతను లెక్కల్లో నిక్కచ్చి ... పైసా కూడా బయటకు వృధాగా పోనిచ్చే ...ు కాదు. లాభాలు రాబట్టుకోవడమెలా అన్న ...టుకు, వ్యాపారంలో చిన్నాచితకా మెలకువలతో బాగానే కలిసొచ్చింది. ఒక్కటొక్కటిగా నాలుగైదు వ్యాపారాల్లోకి ప్రవేశించాడు. పావలా లాభం వస్తుందని తెలిస్తే పదిపైసలు పెట్టుబటి పెట్టడం పావనమూర్తికి ఒక అలవాటుగా మారింది. ఆరోజు షాపులో జమాఖర్చులు రాసుకుంటున్న సమయంలో సెల్‌లో ఒక ఆడమనిషి తీయని పిలుపు. నాలుగే నాలుగు వాక్యాలు. ఉక్కిరిబిక్కిరై అతను తేరుకునే లోపు ఆ కంఠధ్వని ఆగిపోయింది.

"సిటీలో ఇంతమంది వ్యాపారుండగా అదృష్టదేవత నన్ను వరించింది. నాకు కలిసొచ్చే కాలం వచ్చింది" సంబరపడిపోయాడు పావనమూర్తి.

ఆ మాటలు అతని చెవిలో మార్మోగసాగాయి.

ఏదో కంప్యూటర్ కంపెనీ కొత్తగా వ్యాపారంలోకి ప్రవేశిస్తూ బిజినెస్ రంగంలో ఉన్న నలుగురికి లక్ష రూపాయల వంతున ఇవ్వాలని నిర్ణయించిందిట. డ్రాలో పావనమూర్తికి బహుమతి దక్కింది. ఆ సొమ్ము చేతిలో పెట్టే ముందు కంపెనీ ప్రతినిధి స్వయంగా కలుసుకుంటారని చెప్పారు.

* * *

ఆరుగంటలయ్యింది. పావనమూర్తి అందంగా తయారయ్యాడు. ఖరీదైన దుస్తులు, మెడలో బంగారు గొలుసులు. విదేశీ స్ప్రే కూడా చల్లుకున్నాడు. కంపెనీ వాళ్ళు చెప్పిన ఐదునక్షత్రాల హోటల్ ముందు కారు ఆపి లోపలికి ప్రవేశించాడు. ఆమెకి ఇరవై ఏళ్ళుంటాయి. జీన్స్ ప్యాంటు, టీషర్టు ధరించింది. ఇంగ్లీషులో గడగడ మాట్లాడుతుంటే ముచ్చటేసింది. మొట్టమొదటిసారి చదువుపైన శ్రద్ధ పెట్టనందుకు తనపైన తనకే చికాకేసింది కూడా. తన తెలివి తక్కువతనాన్ని కప్పిపుచ్చుకునేందుకు మొహం మీద నవ్వు పులుముకుని 'మెనూకార్డు' అందుకుని ఆమెవైపు చూశాడు.

"మీ ఇష్టం.." ముక్తసరిగా చెప్పి-

భుజాన ఉన్న వ్యానిటీ బ్యాగ్ తెరిచింది.

"అంతా డిన్నరయ్యాక" వారించాడు పావనమూర్తి. ఆమె వైపు పరీక్షగా చూశాడు. 'అందంగా ఉంది' అనుకోకుండా ఉండలేకపోయాడు.

అంత తెలుపూ అంత నలుపూ కాని శరీర ఛాయ...దట్టంగా మేకప్ ఆమె మాట్లాడుతుంటే అలా చూస్తుండిపోవాలనిపించింది.

టేబుల్ పైకి వరుసగా ఆహారపదార్థాలు వచ్చాయి. ఆమె తలవంచుకుని తింటున్నా పావనమూర్తి చూపులు మాత్రం ఆమెనే అతుక్కుపోయాయి. డిన్నర్ పూర్తయ్యింది. 'ఇక బిజినెస్ మాట్లాడుకుందామా?' ఆమె మళ్ళీ సంభాషణ ప్రారంభించింది. తన పక్క కుర్చీలో ఉంచిన బ్యాగు తెరిచింది. నాలుగైదు ఫైళ్ళు దొంతర్లకొద్దీ కాగితాలు. తనకి కావలసిన కాగితం ఏదో కనిపించనట్టుగా అందోళగా ఒకటికి రెండుసార్లు తిరగెయ్యసాగింది. పావనమూర్తికి అర్థమవుతోంది. ఆమె ఆత్రుత గమనించినవాడిలా "మే ఐ హెల్ప్ యూ' అన్నాడు వచ్చీరాని ఇంగ్లీషులో.

"ఒకసారి మీ సెల్ ఇస్తారా! ఫైల్ మరచిపోయొచ్చాను. ఆఫీసుకు ఫోన్ చేస్తే బాయ్‌తో పంపిస్తారు"

"అదెంత భాగ్యం" అంటూ జేబులో సెల్ తీసి ఆమె చేతిలో ఉంచాడు.ఆమె ఎవరితోనో మాట్లాడుతోంది. అవతల వాళ్ళు చెబుతున్నదేమిటో పావనమూర్తికి అర్థంకావడం లేదు.

"బాయ్ కూడా వెళ్ళిపోయాడుట ఒకసారి మీ కారిస్తే..." ఆమె వాక్యం పూర్తి చేసే లోపుగానే పావనమూర్తి కారు తాళాలు ఆమె చేతిలో ఉంచాడు.

వేగంగా ఆమె బయటకు నడిచింది. లక్షరూపాయలను ఏ వ్యాపారంలో పెట్టాలా అని ఆలోచిస్తుండిపోయాడు.

* * *

"సార్! రెస్టారెంట్ మూసేస్తున్నాం" హోటల్ మేనేజర్ మాటలతో అతను తేరుకున్నాడు.

ఆలోచనల్లోంచి బయటపడి వాచీ వంక చూసుకున్నాడు. ఆమె వెళ్ళి దాదాపు రెండున్నర గంటలయ్యింది.

"ఇంకా రాలేదంటే...మైగాడ్"

పావనమూర్తి గుండె వేగంగా కొట్టుకుంది.

* * *

"సిటీలో కోట్లల్లో వ్యాపారాలు చేసే వాళ్ళుండగా ఏరికోరి లక్షరూపాయలు మీ చేతిలో ఎందుకు పోస్తారనుకున్నారు?" కటువుగా ప్రశ్నించాడు ఇన్‌స్పెక్టర్. పావనమూర్తికి నోటిమాట రాలేదు.

కొన్ని గంటలముందు ఇంగ్లీషు మాటలతో తనను మురిపించిన ఆ అమ్మాయి గురించి ఆలోచించడం లేదు ఇప్పుడు. ముచ్చటపడి లక్షలు పోసి కొనుక్కున్న కారు, విదేశీసెల్ మనసులో మెదిలాయి. మళ్ళీ ఇన్‌స్పెక్టర్ చెప్పాడు. "ఫిర్యాదు రాసివ్వండి పరిశీలిస్తాం" పావనమూర్తిని ఊరడించడానికా అన్నట్టు "మోసగాళ్ళు ఎప్పటికప్పుడు కొత్తదారులు వెతుక్కుంటున్నారు. అమాయకంగా ఉంటే ఎవ్వరైనా ఇలాగే నష్టపోతారు..." ఇంకా చెప్పుకుపోతున్నాడు. అవేమీ పావనమూర్తి చెవిన పడలేదు.

పదిపైసలు పెట్టుబడి పెట్టి పావలా గడించాలనుకునే వ్యాపారి తను. ఇంతకాలం చాలా తెలివైనవాడిననుకున్నాడు. అసలు పెట్టుబడే లేకుండా లక్షలు రాబట్టుకునేవాళ్లు తన చుట్టూ ఉన్నారు. తనెంత తెలివి తక్కువవాడో మొట్టమొదటిసారి అర్థమయిందతనికి.

★